T.C: 037.

013/DD/21

| Register Number | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|

# DEPARTMENTAL EXAMINATIONS

## TRANSLATION TEST — SECOND PAPER — TRANSLATION OF NEWS PAPER REPORT IN TELUGU TO ENGLISH

(Without Books)

Maximum Time : 2.30 hours — Maximum Marks : 100

**Answer ALL questions.** **(5 × 20 = 100)**

**Translate into English.**

1. పర్యావరణము

పర్యావరణం: మనం నివసించే ప్రదేశంలో చుట్టూ వుండే ప్రాంతాన్నే పరిసరాలని, దీనిలో వుండే మౌలిక విషయాలనే పర్యావరణం అని అంటారు.

మన కనీస బాధ్యతలు: మనం నివసించే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవటం మన కనీస బాధ్యత. పర్యావరణ కాలుష్యాన్ని నివారించాలి. మనం చేసే పనుల వలనే అన్నీ జరుగుతున్నాయి. దాన్ని నివారించడం మన చేతుల్లోనే వుంది. మనం వాడే పరికరాల వలనే ఇదంతా జరుగుతోంది.

ఇంధనం వాడకాన్ని తగ్గించాలి. కాలుష్యాన్ని కలిగించే వస్తువుల వాడకం తగ్గించాలి. ముఖ్యంగా ప్లాస్టిక్స్ వాడకాన్ని తగ్గించాలి. కాలుష్యాన్ని నివారించాలంటే చెట్లను పెంచాలి.

మీ ఇంటి దగ్గరే చెట్లు నాటండి. మీ ఇంట్లో వుండే చెత్తను కాల్చవద్దు. చెత్తకుండీలో పడేయండి. రోడ్డు ప్రక్కన పెట్టిన చెత్తకుండీలను ఉపయోగించుకోండి.

మీరు ఏమైనా కొనాలి అనుకున్నప్పుడు మీతో ఒక సంచి తీసుకెళ్లండి. మంచి నీరు కూడా తీసుకెళ్ళండి. ప్లాస్టిక్ బాటిల్స్ వాడకం తగ్గించండి. మీరు చేరవలసిన గమ్యం దగ్గరైతే నడిచి వెళ్ళండి. ఆరోగ్యానికి కూడా మంచిది. కాలుష్యం తగ్గుతుంది.

ఏ వస్తువైనా పనికి రాదు అనిపిస్తే పాత వస్తువులను కొనే దుకాణంలో అమ్మండి. మీరు వస్తువులను కొనేటప్పుడు కావలసినవి మాత్రమే కొనండి.

[Turn over

2. ## వ్యవసాయోత్పత్తి

మానవులు మొదటగా జంతువుల మాంసాన్ని, దుంపల్ని, కాయల్ని, పండ్లను ఆహారంగా తీసుకునేవారు. మానవుడు నిప్పును కనిపెట్టిన తర్వాత కొంతకాలానికి వ్యవసాయ పద్ధతులను నేర్చుకుని వ్యవసాయం చేయడం నేర్చుకున్నాడు.

వేటాడటం ద్వారా ఆహార సముపార్జన చేసుకునే స్థితిలో ఉన్న మానవుడు వ్యవసాయం చేస్తూ, మొక్కలను, జంతువులను పెంచి పోషించి వాటి ద్వారా ఆహారాన్ని, మేత, నార, ఇంధనాన్ని ఉత్పత్తి చేశాడు. ఈ ప్రక్రియ ద్వారా మానవుడు, మానవ చరిత్రలో ఒక నూతన అధ్యాయానికి నాంది పలికాడు. ప్రపంచ వ్యాప్తంగా సామాజిక, ఆర్థిక ప్రగతి, వ్యవసాయం అభివృద్ధి చెందడం ద్వారానే ముందుకు సాగింది.

సమాజంలో కొందరు రైతులు తమ కుటుంబ అవసరాలకు మించి పంటను ఉత్పత్తి చేస్తున్నారు. ప్రపంచంలోని శ్రామికులలో 42 శాతం మంది వ్యవసాయ రంగంలో పని చేస్తున్నారు. అందువలన వ్యవసాయం ప్రపంచంలోని అధిక శాతం మంది ప్రజల ప్రధాన వృత్తి అయ్యింది.

వ్యవసాయంలో యాంత్రీకరణను ప్రవేశపెట్టాలి. ఆహారధాన్యాల ఉత్పాదకతను పెంచాలి. ఆహారధాన్యాల ఉత్పత్తిలో స్వయం సంవృద్ధిని సాధించాలి.

3. ## కృత్రిమ మేధస్సు

కృత్రిమ మేధస్సుపై పరిశోధనల్లో భవిష్యత్ తరాలకు మార్గనిర్దేశం చేసిన జాన్ మెక్ కార్తీ. కృత్రిమ మేధస్సు పితామహుడిగా గుర్తింపు పొందారు. ఇతడి నిర్వచనం ప్రకారం – సైన్స్ ఇంజనీరింగ్‌ల కలయికతో రూపుదిద్దుకున్న తెలివైన యంత్రాలు, కంప్యూటర్ ప్రోగ్రాములనే కృత్రిమ మేధస్సు అంటారు. ఇంతకాలం కంప్యూటర్లు వాటికిచ్చిన ప్రోగ్రామ్లు ఆధారంగా పనిచేస్తున్నాయి. స్వతహాగా ఆలోచించి సమస్యలకు పరిష్కారం చూపించగలిగే సామర్థ్యం వాటికి లేదు. ఇకపై కృత్రిమ మేధస్సుతో చాలా సమస్యలకు స్వతహాగా స్పందించి సమాధానాలు ఇవ్వగల, పనులను చక్కదిద్దగల రోబోలు, కంప్యూటర్లు అందుబాటులోకి రానున్నాయి. ఈ దిశగా ఆలోచన తార్కిక విశ్లేషణ వంటి విషయాల్లో మనిషి మెదడు పని తీరును అధ్యయనం చేసి అచ్చం అలాగే పని చేసేలా సాఫ్ట్‌వేర్‌ను శాస్త్రవేత్తలు అభివృద్ధి చేస్తున్నారు. కంప్యూటర్ సైన్స్, సైకాలజీ, న్యూరాన్ సైన్స్, బయాలజీ, మ్యాథ్స్, సోషియాలజీ, ఫిలాసఫీల కలయికతో కృత్రిమ మేధస్సు రూపుదిద్దుకుంటోంది. ఈ పరిజ్ఞానాన్ని ఇప్పటికే పలు రంగాల్లో వినియోగిస్తున్నారు.

4. నల్లధనం

చట్టబద్ధం కాని మాదకద్రవ్యాల ఒప్పందం పైరసీలు బ్లాక్ మార్కెట్ వ్యవస్థలో భాగాలు. బ్లాక్ మార్కెట్‌ను అండర్ గ్రౌండ్ లేదా బ్లాక్ ఎకానమీ అని కూడా అంటారు.

బ్లాక్ ఎకానమిలోని అంతర్భాగమే నల్లధనం. ఆర్థిక వేత్తల మాటల్లో చెప్పాలంటే 1950లలో భారత్‌లో నల్లధనం వృద్ధి 3 శాతం. కాగా ప్రస్తుతం అది 50 శాతానికి పెరిగింది. గ్లోబల్ ఫైనాన్సియల్ ఇంటిగ్రిటీ 2001–10 ప్రకారం 150 నల్లధనం దేశాల జాబితాలో భారత్ ఎనిమిదో స్థానంలో ఉంది.

2002–11 నివేదిక ప్రకారం భారత్ నుండి బయటి దేశాలకు తరలి వెళ్ళిన మొత్తం నల్లధనం 343 బిలియన్ డాలర్లు. అంటే రూ.21 లక్షల కోట్లు. 2011లో 84,933 బిలియన్ డాలర్లు అంటే రూ.5 లక్షల కోట్లని లెక్క తేల్చింది. చట్టబద్ధం కాని ద్రవ్యం ఎగుమతిలో భారత్‌ను ఐదో అతిపెద్ద ఎగుమతిదారుగా పేర్కొంది. నేరాలు, మితిమీరిన అవినీతి, పన్నుల ఎగవేత కారణంగా 2011లో అభివృద్ధి చెందుతున్న దేశాల నుంచి 946.7 బిలియన్ డాలర్లు అంటే 57 లక్షల కోట్లు విదేశాలకు మళ్ళిందని స్పష్టం చేసింది. 2011లో ఇల్లిసిట్ కాపిటల్ ఎగమతికి సంబంధించి మొదటి 15 అతిపెద్ద ఎగుమతిదారుల్లో ఆసియా దేశాలే మొదటి ఆరుస్థానాల్లో నిలవడం ఆశ్చర్యకరం. వీటిల్లో చైనా, మలేషియా, భారత్, ఇండోనేషియా, థాయ్‌లాండ్, ఫిలిప్పైన్స్ ఉన్నాయి.

గత పదేళ్ళలో అభివృద్ధి చెందుతున్న దేశాలనుంచి చట్టబద్ధం కాని మూలధన ప్రవాహ వృద్ధి 10.2 శాతం ఆయా దేశాల జీడిపి వృద్ధి సగటు కంటే చట్టబద్ధం కాని మూలధన ప్రవాహమే అధికం. వివిధ రంగాల మధ్య సరిగా లేని వనరుల పంపిణీ, సమర్థత లోపించిన సర్కారు వ్యయం, ప్రభుత్వ విధానాల వైఫల్యంతో బ్లాక్ ఎకానమీ ఏర్పడిందని నివేదిక వివరించింది.

5. ## ఒక చిరస్మరణీయ సాయంత్రం

షార్ ప్రపంచంలో కెల్లా ప్రసిద్ధమైన అంతరిక్ష పరిశోధనా కేంద్రం. అది శ్రీహరికోటలో ఉంది. షార్‌లో శాస్త్రవేత్తల పెద్ద బృందం పని చేస్తూ ఉంటుంది. ఒకసారి అక్కడ ఒక ముఖ్యమైన సంఘటన జరగాల్సి ఉంది. శాస్త్రవేత్తలు అందరూ హడావుడిగా ఉన్నారు. ఒక శాస్త్రవేత్త పని ప్రారంభిస్తూ తన పై అధికారి డైరక్టర్ దగ్గరకు వెళ్ళి ఆ రోజుకు మాత్రం సాయంత్రం 5 గంటలకు వెళ్ళిపోవడానికి అనుమతి అడిగాడు. ఆయన ఆ రోజు తన పిల్లలను వస్తు ప్రదర్శనశాలకు తీసుకు వెళతానని మాట ఇచ్చినట్లు డైరక్టర్‌కి తెలియజేశాడు. డైరక్టర్ ఆయనకు అనుమతి ఇచ్చాడు.

శాస్త్రవేత్త పని చేయడం మొదలుపుట్టాడు. చాలా సేపయ్యాక తల పైకెత్తి గడియారాన్ని చూశాడు. ఓరి భగవంతుడా అని అన్నాడు. సమయం 8 గంటలయ్యింది. హడావుడిగా లేచి డైరక్టర్ గదికి వెళ్ళాడు. ఆ గదికి తాళం వేసి ఉంది.

తనకు తాను తిట్టుకుంటూ ఇంటికి వెళ్ళాడు. తన భార్య కోపంతో ఉంటుందని, పిల్లలు గొణుక్కుంటూ ఉంటారని అనుకున్నాడు. కానీ అక్కడ అలాంటి వాతావరణమేమి కనబడలేదు. ఆమె నవ్వుతూ కాఫీ తీసుకుంటారా? లేక స్నానం చేసి భోజనం చేస్తారా అని అడిగింది. ఆ శాస్త్రవేత్త ఆశ్చర్యపడి పిల్లలు ఏరి అని అడిగాడు. ఆమె ఆశ్చర్యపడి సరిగా 5 గంటల 15 నిముషాలకు మీ డైరక్టర్ వచ్చి పిల్లలను వస్తు ప్రదర్శనశాలకు తీసుకువెళ్ళారని చెప్పింది. ఈ విషయం మీకు తెలియదా అని అడిగింది. ఆ శాస్త్రవేత్త నిర్ఘాంతపోయాడు. ఆయన కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. తనకోసం తన పిల్లలతో తన పైఅధికారి వెళ్ళినందుకు, ఆ అధికారి ఎవరో తెలుసా? మరెవరో కాదు వారే డా॥ అబ్దుల్ కలాం.

---